బదిలీపై వెళ్తున్న అధికారులను సత్కరిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

అధికారుల కృషి మరవలేనిది : కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19 : జిల్లాలో ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమలులో అధికారుల కృషి మరువలేనిదని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. జిల్లాలో విధులు నిర్వర్తించి, బదిలీపై వెళ్తున్న డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్, డీపీవో జగదీశ్వర్, డీటీసీ పురుషోత్తంను సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీ అయిన అధికారులు విధినిర్వహణలో ఉత్తమ పనితీరుతో మంచి గుర్తింపు పొందారన్నారు. బదిలీపై వెళ్తున్న ఆయా అధికారులు విధి నిర్వహణ అనుభవాలను వివరించారు. అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, డీఆర్వో గణేశ్, జడ్పీ సీఈవో విద్యాలత, ఆర్డీవో రమేశ్, జిల్లా అధికారులు రామ్‌రెడ్డి, మాధవీలత, చంద్రశేఖర్, హరిప్రసాద్, అశోక్‌కుమార్, శంకరయ్య, మధురిమ, నాగేశ్వర్‌రావు, సత్యనారాయణరెడ్డి, వెంకటనారాయణ, వసంతలక్ష్మి, నీరజ, సత్యనారాయణ, భగవాన్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్లతో సీఈవో వీడియో కాన్ఫరెన్స్

కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశం, ఓటరు గుర్తింపు కార్డుల ప్రింటింగ్, పంపిణీ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చించారు. హనుమకొండ నుంచి కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు ఎల్ రమేశ్, కే శ్రీనివాస్, స్వీప్ నోడల్ ఆఫీసర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఎం హరిప్రసాద్, తహసీల్దార్లు విజయ్‌కుమార్, భాస్కర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాద్‌రావు, డీటీలు సంతోష్, రామకృష్ణ పాల్గొన్నారు.

కాజీపేటలో పోలీస్ క్రీడాకారులకు ఘన స్వాగతం

క్రీడాకారులకు స్వాగతం పలుకుతున్న పోలీసులు

కాజీపేట, ఫిబ్రవరి 19 : లక్నోలో జరిగిన 67వ పోలీస్ డ్యూటీ మీట్‌లో అత్యధిక పతకాలు, ట్రోఫీ సాధించి నగరానికి చేరుకున్న పోలీస్ క్రీడాకారులకు వరంగల్ కమిషనరేట్ బాంబు స్క్వాడ్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఘన స్వాగతం పలికారు. బాంబ్ స్క్వాడ్ ఎస్సీ రామకృష్ణ (ఏఎస్‌సీ) ఆధ్వర్యంలో రాష్ట్రం తరపున మీట్‌లో పాల్గొని, యాంటీ సబోటగ్ చెక్ (రూం సర్చ్, గ్రౌండ్ సర్చ్, అక్యూస్ కంట్రోల్) విభాగంలో రెండు బంగారు, మూడు సిల్వర్ పతకాలు, విన్నర్ ట్రోఫీ సాధించిన క్రీడాకారులకు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

26 నుంచి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 19 : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను ఆర్బీఐ ఈ నెల 26 నుంచి నిర్వహించనున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా పాఠశాల, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, నినాదం, పోర్టర్ అనే మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ నెల 22 సాయంత్రం 5 గంటల్లోగా లీడ్ బ్యాంక్ కార్యాలయానికి ఈ-మెయిల్ లేదా పోస్టు ద్వారా వ్యాసం, నినాదం, పోర్టర్‌ను పంపించాలని సూచించారు.

IN THE COURT OF THE I ADDITIONAL IV DDI JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA

O.S.No. 3966 of 2022

Between:
Devulapally Mahalaxmi and anothers ... Plaintiffs
And
1. The District Registrar Warangal Urban Distirct
2. The Branch Manager Bank of India
3. The District Collector Hanamkonda District
4. To Whom SoEver it May Concern ... Respondents

NOTICE

To,
To Whom soever it may concern
Please take notice that the plaintiffs have filed the above suit for issuance of legal heir certificate of late Devulapalli Yadagiri. The above case is posted on 04.03.2024 for your appearance. Therefore if any other persons are hereby directed to appear before the Hon'ble court on 04.03.2024 at 10.30 A.M. through person or by through Advocate, falling which the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/- **MK. AMBEDKAR, G. SWATHI**
Advocates,
H.No. 5-4-106, Kothur , Hanamkonda.

మొక్కలను సంరక్షించాలి

దామెర, ఫిబ్రవరి 9 : మండలంలోని నర్సరీ కేంద్రాల్లో మొక్కలను పెంచి సిద్ధంగా ఉంచాలని ఎంపీడీవో గుమ్మడి కల్పన అన్నారు. సోమవారం దామెర, ల్యాదెళ్ల, కోగిల్యాయిలోని నర్సరీలను ఆమె పరిశీలించారు. ప్రత్యేకాధికారి రంగాచారి, ఏపీవో శారద, నరేశ్, సరళ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323015

★ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK-8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తి గల వారు సంప్ర. సెల్ నెం. 7815846353.
NTW-321425

★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME

★I, **MIRZA AKBARULLA BAIG** (New Name), previously called **AKBARULLA BAIG** (Old Name), and R/o. H.No. 2-7-837, Alipura, Subedari, Hanumakonda City & Dist., T.S., for all purposes.
NTW-00

CHANGE OF NAME

★I, **AKINEPALLY RAJUKUMAR** (New Name), previously called **AKINAPELLY RAJAKUMAR** (Old Name), and R/o. H.No. 1-51/2/A, Mariyapuram, Ookal Haveli, Geesugonda Mandal, Warangal Dist.-506330, T.S., for all purposes.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మినీ మేడారం జాతర అభివృద్ధికి కృషి

- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- నారాయణగిరిలో జాతర ఏర్పాట్ల పరిశీలన

హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడియం

ధర్మసాగర్, ఫిబ్రవరి 19: మండలంలోని నారాయణగిరిలో మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధికి కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకుని పూజలు చేసి, జాతర ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామానికి చెందిన వల్లపురెడ్డి సతీశ్‌రెడ్డి తల్లిదండ్రులు భారతమ్మ-రాఘవరెడ్డి జ్ఞాపకార్థం ఆలయ ప్రాంగణం చుట్టూ ఫెన్సింగ్, హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని నారాయణగిరి మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ సదానందంకు సూచించారు. వచ్చే జాతర వరకు సమ్మక్క- సారలమ్మ గద్దెల వరకు సీసీ రోడ్డు, విద్యుత్ లైట్లు, ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామస్తులు తనకు మెజార్టీ ఓట్లు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ వల్లపురెడ్డి రమాదేవి, ఎంపీడీవో అనిల్‌కుమార్, జీపీ సెక్రటరీ రఘు, ముప్పారం ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునిగెల రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు మధుకర్, పెసరు రమేశ్, నర్సింహరెడ్డి, నాగరాజు, కడారి రమేశ్, పుట్ట కుమార్, గంటె కృష్ణ, అమరగొండ సాంబరాజు, కరుణాకర్, జాతర నిర్వాహకుడు అప్పని భాస్కర్ పాల్గొన్నారు.

పారదర్శకంగా సేవలందిస్తాం
డీటీసీ శ్రీనివాస్

మాట్లాడుతున్న డీటీసీ శ్రీనివాస్

వరంగల్, ఫిబ్రవరి 19 : వరంగల్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా పుప్పాల శ్రీనివాస్ సోమవారం హనుమకొండ రవాణా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు పారదర్శక సేవలు అందిస్తామన్నారు. రెండున్నర దశాబ్దాలుగా రవాణా శాఖలో సేవలు అందిస్తున్నానని చెప్పారు. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. కాగా. విధుల్లో చేరిన ఆయనకు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

కారు, లారీ ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

ఆత్మకూరు, ఫిబ్రవరి 19 : కొత్తగట్టు, గూడెప్పాడ్ గ్రామ శివారులో సోమవారం సాయంత్రం కారు, లారీ ఢీకొన్న ఘటనలో కారు డ్రైవర్ మేరుగు మహేందర్‌కు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. పరకాల నుంచి కారు హనుమకొండ వైపు వెళ్తుండగా, హనుమకొండ నుంచి పరకాల వైపు వెళ్తున్న ఖాళీ ఇసుక లారీ ఎదురెదురు ఢీకొన్నాయి. కారు డ్రైవర్ మహేందర్‌కు గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో ఎంజీఎం హాస్పటల్‌కు తరిలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇప్టూ రాష్ట్ర నాయకుడు కూరపాటి లింగమూర్తి మృతి

లింగమూర్తి (ఫైల్)

కాశీబుగ్గ, ఫిబ్రవరి 19: కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన ఇప్టూ రాష్ట్ర నాయకుడు కూరపాటి లింగమూర్తి అనారోగ్యంతో సోమవారం హైదరాబాద్‌లో మృతి చెందాడు. లింగమూర్తి మృతికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. 40 ఏళ్లుగా తనకు ఆత్మీయ మిత్రుడని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం సమాజానికి తీరని లోటన్నారు.

జీపీ ట్రాక్టర్ ట్రాలీ టైర్లు చోరీ

వేలేరు, ఫిబ్రవరి 19: మండలంలోని బండాతండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ట్రాలీ టైర్లు చోరీకి గురయ్యాయి. గత ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీకి ఒక ట్రాక్టర్‌ను కేటాయించింది. ఇటీవల ప్రభుత్వం మారడం, గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో పల్లెప్రగతి పనుల నిర్వహణ కుంటుపడింది. జీపీ ట్రాక్టర్‌ను వాడకకుండా పక్కకు పెట్టారు. ఇదే అదనుగా భావించిన కొందరు ట్రాక్టర్ ట్రాలీ టైర్లను దొంగిలించారు.

గ్రీన్ ఫీల్డ్ సర్వే సిబ్బందిని అడ్డుకున్న రైతులు

గీసుగొండ, ఫిబ్రవరి 19 : గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి మట్టి పరీక్ష, సర్వే కోసం వచ్చిన మెగా కన్స్ట్రక్షన్ కంపెనీ సూపర్‌వైజర్ స్వామి, సిబ్బందిని రైతులు అడ్డుకున్నారు. మండలంలోని ఊకల్ గంగదేవిపల్లి మీదుగా గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం గతంలో అధికారులు సర్వే చేశారు. రూట్ మ్యాప్‌ను పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాన్ని నిలిపివేయాలని బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రైతులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర మంత్రులను కలిసి వినతిపత్రాలు అందించారు. అయినా సర్వే చేస్తుండడంతో 20రోజుల క్రితం సర్వేకు వచ్చిన అధికారుల వద్ద నుంచి డ్రోన్ కెమెరాను రైతులు లాక్కున్నారు. దీంతో ప్రాజెక్టు మేనేజర్ గంగదేవిపల్లికి వచ్చి రైతులు ఒప్పుకునే వరకు సర్వే చేయబోమని రైతులకు తేల్చి చెప్పారు. దీంతో రైతులు సర్వే కెమెరా తోపాటు సామగ్రిని ఇచ్చేశారు. సోమవారం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఊకల్ రెవెన్యూ పరిధిలో మట్టి పరీక్ష కోసం తవ్వకాలు చేస్తుండగా రైతులు వారిని అడ్డుకున్నారు. దీంతో మెగా అధికారులు తిరిగి వెళ్లిపోయారు. పనులను అడ్డుకుంటున్నారని సూపర్‌వైజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైతులు మాత్రం భూములు ఇచ్చేది లేదని అంటున్నారు.

బాలిక కుటుంబానికి ఆర్థిక సాయం

పర్వతగిరి, ఫిబ్రవరి 19 : ఇస్లావత్‌తండాలో సర్కస్ ఆడేందుకు వచ్చి అనుమానాస్పదంగా మృతి చెందిన బాలిక సంధ్య కుటుంబానికి మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేశ్ రవాణా ఖర్చుల కోసం సోమవారం ఆర్థిక సాయం అందించారు. గ్రామస్తులు 50 కేజీల బియ్యం అందజేశారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

హసన్‌పర్తి, ఫిబ్రవరి 29 : గ్రేటర్ వరంగల్ ఒకటో డివిజన్ పరిధి ముచ్చర్లలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి తన తల్లి పూలమ్మ జ్ఞాపకార్థం సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీధర్, ప్రమోద్‌కుమార్, రాజేశ్, సాయిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొప్పపోరాట యోధుడు ఛత్రపతి శివాజీ

- బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్
- ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వినయ్‌భాస్కర్

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, ఫిబ్రవరి 19 : గొప్ప పోరాటయోధుడు ఛత్రపతి శివాజీ అని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ కార్యాలయంలో శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి వినయ్‌భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి స్త్రీలను గౌరవించి అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం కల్పించిన మహారాజు ఛత్రపతి శివాజీ అని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు జానకీరాములు, సదానందం, పరశురాములు, నయీమొద్దీన్, మోటె చిరంజీవి, కృష్ణ, బైరపాక ప్రశాంత్, మహేశ్, రాకేశ్, విజయ్, రఘు, వరుణ్ పాల్గొన్నారు. అలాగే, కాజీపేటలోని బాపూజీనగర్ చౌరస్తాలో హిందూ వాహిని ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఎల్కతుర్తిలో శివాజీ విగ్రహానికి ఎస్సై రాజ్‌కుమార్ నివాళులర్పించారు. శాయంపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఛత్రపతి శివాజీ జయంతిని ఆరె కుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు మల్లల్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐనవోలు మండలం వెంకటాపురంలో వంద బైక్‌లతో ర్యాలీ నిర్వహించి, శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. నల్లబెల్లి మండలం రేలకుంటలో ఆరె క్షత్రియ సంఘం మండల అధ్యక్షుడు నాగంపెల్లి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు. వరంగల్ 21వ డివిజన్ ఎల్‌బీనగర్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరి కాయ లు కొట్టారు. వరంగల్‌లోని భవసార్ భవన్ నుంచి వరంగల్ చౌరస్తా, ఎల్లమ్మబజార్ మీదుగా భవసార్ క్షత్రీయ సమాజ్ సంఘం సభ్యులు ర్యాలీ నిర్వహించారు. కాశీబుగ్గ ఓసిటీ రోడ్డులో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరి కాయ కొట్టి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. హసన్‌పర్తిలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బుద్ధ భవన్‌కు పూర్వవైభవం తెస్తా : ఎమ్మెల్యే నాయిని

బుద్ధభవన్ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19 : హనుమకొండ కుమార్‌పల్లిలోని బుద్ధ భవన్‌కు పూర్వవైభవం తీసుకొస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం బుద్ధభవన్ పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.40 లక్షలతో బుద్ధభవన్ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ, బైరి లక్ష్మి, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ స్వామి చరణ్, తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, బుద్ధ భవన్ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బీఆర్ లెనిన్, కార్యదర్శి గోకారపు శ్యామ్ పాల్గొన్నారు.

25 నుంచి క్రికెట్ టోర్నమెంట్..

మాజీ మంత్రి డాక్టర్ తక్కళ్లపల్లి పురుషోత్తమరావు ప్రథమ పుత్రుడు వెంకటరామ్ నరసింహారావు(రాము) స్మారకార్థం ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఈ నెల 25 నుంచి నిర్వహించే రాము మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లను ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. విజేతలకు రూ.50వేలు, రన్నర్స్‌కు రూ.30వేలు అందజేయనున్నట్లు చెప్పారు. వివరాలకు 99853 38283, 90100 02889, 96765 68862 నంబర్లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు విద్యాసాగర్, రవీందర్ ఉన్నారు.

పోలీసు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

ట్రైనీ కానిస్టేబుళ్ల సమావేశంలో సీపీ అంబర్ కిశోర్ ఝా

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

సుబేదారి, ఫిబ్రవరి 19 : శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకుని వరంగల్ కమిషనరేట్‌కు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సీపీ అంబర్ కిశోర్ ఝా ట్రైనీ కానిస్టేబుళ్లకు సూచించారు. కమిషనరేట్ నుంచి ఎంపికైన 658 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు తొమ్మిది నెలల పాటు శిక్షణకు వెళ్తున్న సందర్భంగా సోమవారం హనుమకొండలోని వరంగల్ కమిషనరేట్‌లో సమావేశం నిర్వహించారు. శిక్షణకు వెళ్తున్న కానిస్టేబుళ్లలో 472మంది పురుషులు,196 మంది మహిళలు ఉన్నారు. కాగా, జాతర బందోబస్తు పరిశీలించడానికి సోమవారం డీజీపీ రవి గుప్తా మేడారం వెళుతూ మార్గమధ్యలో హనుమకొండలోని కమిషనరేట్ అతిథి గృహానికి వచ్చారు. ఈ సందర్భంగా డీజీపీకి సీపీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ఈవోకు హుండీలను అందజేస్తున్న భక్తులు

వేయిస్తంభాల దేవాలయానికి హుండీల బహూకరణ

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19 : వేయిస్తంభాల గుడికి సోమవారం ఎక్సైజ్‌కాలనీకి చెందిన కోమాకుల చేతన్ ఆనంద్-శ్రావణి, కోమాకుల వెంకటేశ్వర్లు-సుజాత రూ.1.20 లక్షల విలువైన హుండీలను బహూకరించినట్లు ఆలయ ఈవో వెంకటయ్య, ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. మార్చి 7 నుంచి జరిగే శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. అర్చకులు సందీప్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

జ్ఞాన సరస్వతి విగ్రహావిష్కరణ

పర్వతగిరి, ఫిబ్రవరి 19 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జ్ఞాన సరస్వతి విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. 1987-88 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు హెచ్ఎం బండి రమేశ్ తెలిపారు. ఎంఈవో చదువుల సత్యనారాయణరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏకాంతం గౌడ్, కేశవపట్నం తహసీల్దార్ అనుపమ, చీమల భిక్షపతి, రఘువీర్, శ్రీధర్, మధుపాల్‌రావు, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, అధ్యాపకుడు పాక రమేశ్ పాల్గొన్నారు.

సీఐని కలిసిన బీఆర్ఎస్ నేతలు

నర్సంపేటరూరల్, ఫిబ్రవరి 19: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సీఐ రమణమూర్తిని బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్‌స్టేషన్‌లో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, ఎంపీటీసీలు పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబుగౌడ్, మాజీ సర్పంచ్ మండల రవీందర్, డాక్టర్ వీరన్న పాల్గొన్నారు.

చలివాగు ప్రాజెక్టు మరమ్మతులు ప్రారంభం

'నమస్తే' కథనానికి స్పందన

కట్టపై ప్రారంభించిన జంగిల్ క్లియరెన్స్ పనులు

శాయంపేట, ఫిబ్రవరి 19 : మండలంలోని చలివాగు ప్రాజెక్టు మరమ్మతులు సోమవారం ప్రారంభమయ్యాయి. కాంట్రాక్టర్ చలివాగుపై జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. ప్రాజెక్టు మరమ్మతులకు గతంలో కేసీఆర్ సర్కారు రూ.10.30 కోట్లు మంజూరు చేసింది. పనుల దృష్ట్యా ఇరిగేషన్ అధికారులు చలివాగు యాసంగి కింద క్రాప్ హాలిడే ప్రకటించారు. అక్టోబర్‌లో అగ్రిమెంట్ జరిగినా కాంట్రాక్ట్ ఏజెన్సీ పనులు మొదలు పెట్టకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 'నెల రోజులు గడుస్తున్నా.. మొదలు కాని చలివాగు మరమ్మతులు' అనే 'నమస్తే'లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీంతో ఇరిగేషన్ అధికారులు పనులు చేపట్టేలా కాంట్రాక్ట్ ఏజెన్సీపై ఒత్తిడి తెచ్చారు. దీంతో కాంట్రాక్టర్ ముళ్లపొదలను జేసీబీతో తొలగించి పనులు ప్రారంభించారని ఇరిగేషన్ ఏఈఈ అమృత్ తెలిపారు. ప్రాజెక్టు తూము పూర్తిగా శిథిలమైనందున కొత్తది నిర్మిస్తారని, బండ్‌ను బలోపేతం చేయడం, 14 కిలోమీటర్ల కాల్వ లైనింగ్ పనులు చేస్తారని చెప్పారు.

జాతర విధులకు వెళ్తున్న కార్మికుల బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న మేయర్ గుండు సుధారాణి

మేడారం జాతరకు బల్దియా కార్మికులు

వరంగల్, ఫిబ్రవరి 19 : మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరలో పారిశుధ్య సేవలు అందించేందుకు బల్దియా పారిశుధ్య కార్మికులు బయలుదేరారు. సోమవారం కార్పొరేషన్ ఆవరణలో బస్సులను జెండా ఊపి మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 550 మంది కార్మికులు, 30 మంది జవాన్లు, 6 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు శానిటరీ సూపర్‌వైజర్లు, ఐదుగురు హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, హెల్త్ సూపర్‌వైజర్, ఇంజినీరింగ్ విభాగం నుంచి ఈఈ, డీఈ, ఏఈలు జాతర విధులకు వెళ్తున్నారని పేర్కొన్నారు. 30 స్వచ్ఛ ఆటోలు, టిప్పర్, డోజర్‌లను జాతరకు పంపిస్తున్నామన్నారు. సిబ్బందికి వసత